TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 03 | సంచిక : 16 | బుధవారం 02 - 04 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజిలు : 8 | వెల : 6/-

# ఈ నెల 27 న రజతోత్సవ మహాసభను విజయ వంతం చేయుండి

**జనం వెలుగు, ఆర్మూర్:-** బిఆర్ఎస్ పార్టీ ఈ నెల 27 న, వరంగల్ లో జరిగే రజతోత్సవ మహాసభను విజయ వంతం చేయాలని బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి ఆర్ కార్యకర్తలకు పిలుపునిచ్చాడు. వరంగల్ జిల్లా బిఆర్ఎస్ ముఖ్య నాయకులంతా కలిసి వచ్చి మంగళవారం ఎర్రవల్లిలో పార్టీ అధినేత కేసీఆర్ తో సమావేశ మయ్యారు. మహాసభ నిర్వాహ ణకు సంబంధించి పలు సూచనల ను,సలహాలను అధినేత కేసీఆర్ నుండి బిఆర్ఎస్ తీసుకోవడం జరిగింది. వరంగల్ లో సభ నిర్వహణ పార్టీకి కలిసొచ్చే అంశమని నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మహాసభ నిర్వాహణ కోసం వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తి వద్ద 1213 ఎకరాల స్థలం మహాసభకు అనువుగా ఉంటుందని, ఇందులో



154 ఎకరాలు మహాసభ ప్రాంగణం ఉంటుంది. వివిధ వాహనాల పార్కింగ్ కోసం 1059 ఎకరాలు కేటాయించగా ఇందులో సుమారు 50 వేల వాహనాలను పార్కింగ్ చేసుకుని వీలుంటుంది. పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్ళ రజతోత్సవ సందర్భం కావడం వలన కనీవినీ ఎరుగని రీతిలో సభను నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా ముఖ్య నాయకులు కుతూహలంతో ఉన్నారు. ఈ రజతోత్సవ వేడుకలకు రాష్ట్రంలోని నలుమూలల నుండి తరలివచ్చే ప్రజల కోసం 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు,10 లక్షల నీళ్ళ బాటిళ్ళను, ట్రాఫిక్ ఏలాంటి ఆటంకం కలగకుండా 1500 మంది వాలంటీర్లను సిద్ధంగా ఉన్నారు. అత్యవసర వైద్య సేవలను అందించేందుకు అంబులెన్స్ అందుబాటులో ఉంటాయి. 2000 ఎకరాలలో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ను ఏర్పాటు చేసి నేతన్నలకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ వస్త్ర పరిశ్రమకు ఊత మిచ్చే దిశగా బిఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగింది.

## ప్రతీ నెల 8248 మెట్రిక్ టన్నుల పైచిలుకు సన్న బియ్యం పంపిణీ

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

### అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

**జనం వెలుగు, నిజామాబాద్, ఏప్రిల్ 01:** నిరుపేద కుటుంబాలకు కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు జిల్లా వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. జిల్లాలో ఆహార భద్రత, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మందికి ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. జిల్లాలో 3,80,222 కుటుంబాలు ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటి పరిధిలోని 12,50,996 మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 7505.856 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అంత్యోదయ కార్డులు 20,916 ఉండగా, వాటి పరిధిలోని 57,997 మందికి 732.060 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం అందిస్తున్నామని అన్నారు. అన్నపూర్ణ కార్డులు 1016 ఉండగా, 1039 మందికి 10.160 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతీ నెల పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గల 759 ప్రజా పంపిణీ కేంద్రాల (రేషన్ దుకాణాల) ద్వారా కార్డుదారులందరికీ నిర్దేశిత కోటా మేరకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.

### సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

కాగా, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి లాంచనంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు. నిజామాబాద్ నగరంలోని దుబ్బ, కోటగల్లి, అహ్మద్ పురా కాలనీ లలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ



వేణు తదితరులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సహాయ అధికారి రవి రాథోడ్, స్థానిక అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొలువుదీరనున్న కోదండరాముడు



**జనం వెలుగు, నందిపేట:-** నందిపేట మండల కేంద్ర శ్రీ రామ నగర్ కాలనీలో దాదాపు కోటి రూపాయల అంచనా వ్యయంతో 2022లో భూమి పూజ చేసుకొని చక చకా ముందుకు సాగిన తరుణంలో... కాలనీవాసులు, గ్రామ ప్రజలు, రామ భక్తులంతా కలిసి ఎన్నో ఒడిదుడుకులను దాటుకుంటూ నిత్యం శ్రమిస్తూ ఆధ్యాత్మిక బంధువులందరిని ఏకాకృతం చేస్తూ ధన, వస్తు రూపకంగా భక్తుల నుండి వితరణను పొందుపరుస్తూ... ఎంతో సుందరమైన, విశాలమైన రామాలయాన్ని నిర్మించుకున్నారు. మూడేళ్ల కష్టఫలంతో నిర్మించుకున్న ఈ ఆలయ ప్రారంభోత్సవం రానే వచ్చింది. మంగళవారం శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ ఆధ్వర్యంలో ఆ దివ్య మందిర ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు చేశారు. ఈ సందర్భంగా రాములు మహారాజ్ మాట్లాడుతూ మండల కేంద్ర శ్రీరామ నగర్ కాలనీలో అందమైన రామాలయాన్ని నిర్మించుకునేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని, ఆ కోదండ రాముడు పూజలు అందుకునే సమయం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని, ఇన్ని రోజుల కష్టంతో అపురూపమైన ఆలయం నిర్మాణం అయిందని ఈ ఆలయానికి వితరణ చేసిన దాతలకు, సహకరించిన ప్రతి ఒక్కరికి కేదారేశ్వర ఆలయ కమిటీ ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. మే 14, 15, 16 వ తేదీలలో రామాలయ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని, ఆర్మూర్ గోపి శర్మ ఆధ్వర్యంలో హంపి పీఠాధిపతి కరకములచే వేద పండితుల మంత్రోత్సాల నడుమ, ప్రత్యేక యాగాలతో మందిర ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా



జరుగుతుందని, ప్రతి హైందవ సోదరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని ధన్యులు కావాలని పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు మంద సాయన్న, కండక్టర్ నారాయణ, మేర నరసయ్య పెయింటర్ రాజు, సాగర్, సీతారాం, బాసన్ల శ్రీను, గోవింద్, సుర్కుకుట్ల దయానంద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించొద్దు

**జనం వెలుగు, పెద్దపల్లి:-** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ పక్కన తీన్ రాస్తాలో అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించాలనుకోవడం సరికాదని ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘ నాయకులు అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్ర మాజీ మంత్రి, దివంగత కాకా వెంకటస్వామి ఆర్థిక సహాయంతో మంత్రి శ్రీధర్ బాబు తోడ్పాటుతో మున్సిపల్ మాజీ చైర్మన్ స్వర్గీయ బడికెల రాజలింగం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. భారతజాతి గర్వించే డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించడమంటే అన్ని వర్గాల ప్రజలను, ముఖ్యంగా దళిత సమాజాన్ని అవమానించడమే అవుతుందదన్నారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. రామగుండం రాజీవ్ రహదారి పక్కన ఉన్న అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించి మరో చోట ఏర్పాటు చేసే ప్రతిపాదనను విరమించు కోవాలన్నారు. ప్రజల మనోభావాలను దెబ్బతీయకుండా అధికారులు వ్యవహరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేడ్కర్ రాష్ట్ర సంఘ నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, రాస భూమయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, పొట్ట లక్ష్మణ్, గోరుమంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్, సామర్ల వేణుగోపాల్, సిరికొండ రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభం



**జనం వెలుగు, నందిపేట:-** నందిపేట్ మండల కేంద్రంలో ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమాన్ని మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ప్రారంభించారు. ఈ పథకం ప్రకారం, రేషన్ కార్డు ఉన్న ప్రజలు ఉచితంగా సన్న బియ్యం పొందగలిగారు. రానున్న రోజుల్లో రేషన్ కార్డు లేనివారికి కూడా అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించబడతాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు సంతోషంగా కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐసుబ్, దమ్మాయి శ్రీను, లింగం, పీరాజీ నాగరాజు, కిష్టాగౌడ్, నిఖిల్, కదిర్, అఫ్జల్, హైమద్, డిష్ గంగాధర్, మన్నె సాగర్, తమ్మల్ల దేవేందర్, జావీద్, అమీర్, నర్సయ్య, శివ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెసులో చేరికలు




**జనం వెలుగు, బాల్కొండ:-** బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ సొసైటి డైరెక్టర్ శ్రీధర్ గౌడ్, నాయకులు చిన్న కిష్టాగౌడ్, జనార్దన్ గౌడ్, లింగాగౌడ్, నాగేష్ మంగళవారం మోర్తాడ్ లోని ప్రజా నిలయంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రా ష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఎటు వంటి అవినీతి లేకుండా ప్రజల కొరకు పని చేస్తుందని సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న పనుల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సునీల్ రెడ్డి తెలిపాడు. కాంగ్రెసులో బిఆర్ఎస్ నాయకులకు సునీల్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరెస్వామి, కోరాడి రాజు, అనంతరావ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బూరెడ్డి సంతోష్, కోరాడి లింబాద్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## ఖానాపూర్ డివిజన్ రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**నిజామాబాద్, ఏప్రిల్ 01:** ఖానాపూర్ డివిజన్ 1లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజి కార్పొరేటర్ కోర్వ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోర్వ కొటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలా రాజలింగం, గంగా మోహన్, సాయన్న, గంగాధర్, రాజు, మాచెందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలలో 'రాజీవ్ యువ వికాసం పథకం' దరఖాస్తులు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి



**నిజామాబాద్, ఏప్రిల్ 01:** నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధి పొందేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో నేరుగా దరఖాస్తులు అందించవచ్చని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈబీసీ వర్గాల నిరుద్యోగ యువత ఈ పథకం కింద దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను అన్ని ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను కుల, ఆదాయ ధృవీకరణ, ఆధార్, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, ఫోన్ నెంబర్ ను జత చేసి ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందించాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉండగా, ప్రస్తుతం ఆఫ్ లైన్ విధానంలోనూ నేరుగా దరఖాస్తులు అందించేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని అన్నారు. అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, సరైన విధంగా దరఖాస్తులు చేసుకునేలా సిబ్బంది సహకారం అందిస్తారని అన్నారు. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఇప్పటికే ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తులు అందించాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.